# పెద్దేముల్ ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్ బాధ్యతలు

పెద్దేముల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి (డి సురేష్):- పెద్దేముల్ ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్ గురువారం రోజు బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శాంతిభద్ర తలపై ప్రత్యేక కార్యచరణ రూపొంది స్తామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన విధంగా న్యాయం చేస్తానని వివరించారు. ఇదివరకు పెద్దేముల్ ఎస్సైగా విధులు నిర్వహించిన శంకర్ ను వికారాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 27,ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10




# నేషనల్ హైవే పేరుతో ఇసుక దందా

- రైస్ మిల్ పేరుతో కోట్ల దుర్వినియోగం?
- బిఆర్ఎస్ సర్పంచులున్న గ్రామంలో నిధులు కేటాయించకపోవడంతో పక్షపాత ధోరణి చూపిస్తున్న ఎమ్మెల్యే
- బుయ్యని బ్రదర్స్ కను సన్నల్లో యాలాల మండలంలో అక్రమంగా ఇసుక, మొరం దందా

యాలాల్ ఫిబ్రవరి26 ప్రజా జ్యోతి యాలాల్ మండలంలో ఇసుక,ఎర్రమట్టి అక్రమ రవాణాకు కేంద్రంగా మారిందని, దౌర్జన్యంగా అక్రమంగా ఇసుక ,మొరం బుయ్యని సోదరుల కనుసన్నల్లో నడుస్తుందని ఆరోపించారు .అక్రమ రవాణాను అరికట్టాల్సిన రెవిన్యూ,పోలీసు అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్ పేరుతో కోట్ల రూపాయల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందంటూ ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి .గత ప్రభుత్వ కాలంలో డీసీసీబీ చైర్మన్‌గా ఉన్న మనోహర్ రెడ్డి 12 రైస్ మిల్లులకు అనుమతులు మంజూరు చేశారని, అయితే వాటిలో కొన్ని మిల్లుల కు పూర్తి స్థాయిలో అమలు కాలేదని స్థానికులు చెబుతున్నారు. దౌలాపూర్ సమీపంలో ఏర్పాటు చేయాల్సిన రైస్ మిల్ పనులు మధ్యలోనే నిలిచి పో వడం తో కాంట్రాక్టర్ చేతులెత్తేసిన పరిస్థితి ఏర్పడిందని 6లో..

# మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం కాంగ్రెస్

-బషీరాబాద్ మండలాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతాం

-పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

8లో..



# మనోహర్ రెడ్డి పక్కా లోకల్



-నిర్ణయించేది మీరు కాదు ప్రజలు 6లో..

-ఓటమిని తట్టుకోలేకనే ఆరోపణలు

-అభివృద్ధి కోసం ఆలోచించాలి

-బిఆర్ఎస్ విమర్శలను తిప్పి కొట్టిన కౌన్సిలర్లు

-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మాధవి లత

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

-పలు వార్డులలో విస్తృత పర్యటన

-అన్ని వార్డులలో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

-మున్సిపల్ చైర్ పర్సన్ నిరజారెడ్డి



## వికారాబాద్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా వేణుగోపాల్ నియామకం



వికారాబాద్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి): వికారాబాద్ మున్సిపాలిటీలో బిఅర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా కడియాల వేణుగోపాల్‌ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్

# ఎంపీ పుట్టినరోజున...మెగా ఉచిత వైద్య శిబిరం

**- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రత్నం బిజెపి నేతలు**








**చేవెళ్ల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అపోలో ఆసుపత్రి సౌజన్యంతో చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద మెగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో పలు విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని మొత్తం 360 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పరీక్షల సందర్భంగా 20 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి మరియు డాక్టర్ వైభవ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి సాధారణ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చని తెలిపారు. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్లు పేదోళ్ల దయాకర్, మనీషా అనంత్ రెడ్డి, మీనాక్షి సత్యనారాయణ, బీజేపీ నాయకులు మాణిక్య రెడ్డి, శర్వలింగం, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, ఇంద్రసేన రెడ్డి, అశోక్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అభిశేఖర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పాగా వెంకటేష్, చాకలి శ్రీనివాస్, కృష్ణ రెడ్డి, జై సింహా రెడ్డి, రవి తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చైర్పర్సన్ కు కాంగ్రెస్ కౌన్సిలర్ల సత్కారం



**మేడ్చల్, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ లావుడియా శ్రీదేవిని మున్సిపల్ ఆఫీసు నందు ఎల్లంపేట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షులు కౌన్సిలర్ ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లంపేట మున్సిపల్ ఆఫీసులో శాలువాతో సత్కరించడం జరిగింది. మొదటగా ఎల్లంపేట మున్సిపల్ ఆఫీసులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మాపై నమ్మకంతో కౌన్సిలర్లుగా గెలిపించడం జరిగిందని ఎల్లంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకతీతంగా తమ వంతు కృషి చేస్తామని ఎల్లంపేట మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లడానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి, ముత్యాల్ గౌడ్, ఆరిఫ్, నాతి వేణుగోపాల్ గౌడ్, గూడూరువిజయలక్ష్మి, నునావత్ పార్వతి, మామిళ్ళ బాలమని, శాంతి రాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు, అంకుల అశోక్ గౌడ్, షాహిన్ పాషా, మామిళ్ళ బాలేష్, సల్లా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువత సంఘ్ ఆదర్శాలను అనుసరించి సమాజసేవలో ముందుండాలి

**- వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మాతృభూమికి సేవ చేస్తూ సాగించిన సంఘ్ ప్రయాణాన్ని ఆవిష్కరించే 'శతక్' చలనచిత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ స్వయం సేవకులు, బిజెపి కార్యకర్తల కోసం ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక షోను కూకట్ పల్లి 'వై' జంక్షన్‌లోని "లేక్ షోర్ మాల్" లో వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో ప్రదర్శించారు. రాజేశ్వరరావు నియోజకవర్గంలోని సంఘ సేవకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి సమిష్టిగా "నమస్తే సదా వత్సలే " అంటూ ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవకు అంకితభావంతో శతాబ్ద కాలంగా నిరంతరం సేవలందిస్తోందని అన్నారు. "వ్యక్తి వికాసం నుంచి దేశ వికాసం" అనే లక్ష్యంతో సంఘ్ చేసిన కృషి దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణకు ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. యువత సంఘ్ ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సేవకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# ఎక్సైజ్ పోలీసులు 141 మద్యం బాటిళ్ల పట్టివేత

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ ఏ ఏ టీం అంజిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పహాడ్ షరీఫ్ ప్రాంతంలో ఎయిర్పోర్టు నుంచి వస్తున్న వాహనాలను తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో 141 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మద్యం బాటిల్లను మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. మరో కేసులో మద్యం.. శంషాబాద్ గండిగూడ ప్రాంతంలో ఎస్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుభాష్ చందర్ ఆధ్వర్యంలో 4.14 లీటర్ల మద్యం, 1.95 లీటర్ల బీర్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్యన్ని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు



# భాగ్యనగర్ కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్. డివిజన్ ఇంచార్జ్ 190,191**





**అల్వాల్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** మచ్చ బొల్లారం భాగ్యనగర్ కాలనీలో ? 13 లక్షల విలువైన సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. పనులు వెంటనే త్వరలో పూర్తవుతాయని స్థానికులు భావిస్తున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఈ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. నిరంతర ప్రయత్నాలు మరియు నిరంతర అనుసరణతో స్థానిక నివాసితులకు చాలా అవసరమైన ఉపశమనం లభించింది. స్థానిక ( ఆర్ డబ్ల్యు ఏ) సభ్యులు ఆర్. మల్లా రెడ్డి, పి. సాయి రెడ్డి, రవి, శివ, సుధాకర్ రెడ్డి, మహేందర్ రాజు, రామయ్య, సునీత, స్వప్న, శిరీష, రజిత, కావ్య, విజిత మరియు ఇతరులు హాజరయ్యారు. ప్రారంభోత్సవంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, నవీన్, వెంకటేష్, లడ్డు రెడ్డి, దేవా, శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, రాజేందర్ యాదవ్, నవీన్, స్వామి, సుదీప్ రెడ్డి, రెహమాన్, శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

**- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, లోకసభ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వారి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు సీతారామ రాజు, ఇతర నాయకులతో మర్యాదపూర్వకంగా కలసి ప్రజాసేవలో మరిన్ని విజయాలు చేకూరాలని, ఆయురారోగ్యాలతో సుదీర్ఘంగా సేవలందించాలని భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు వారి విశేష సేవలు అందించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వజస్థంభ ప్రారంభోత్సవ వేడుకలో ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ ద్వజస్థంభ ప్రారంభోత్సవానికి జనసేన నాయకులు పండుగ సూర్య, పండుగ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నందగిరి సతీష్, బొర్రా వెంకట్ అప్పారావు, కొల్లా శంకర్, వేముల మహేష్, కిషోర్ నాగరాజు, మండలి అనిల్, బడే విశ్వేశ్వర్ రావు, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, చిట్టి బాబు, ప్రభుచైతన్య, రణదీప్, సుదర్శన్, రాము, మురళి, పులగం సుబ్బు, అప్పారావు, మాధవి, ప్రదీప్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి, కోదండరామ స్వామి ఆలయం పున:ప్రతిష్ట మహోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లో శ్రీ అభయాంజనేయ స్వామి సమేత కోదండరామ స్వామి వారి ఆలయం పున:ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి పి ఎస్ సి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవే లక్ష్యం

## - 12వ వార్డులో సొంత ఖర్చులతో బోరు వేయించిన జుక్కన్నగారి శ్రీకాంత్ రెడ్డి



**చేవెళ్ల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):**పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సేవ తన లక్ష్యమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించిన ఆయన గురువారం తన సొంత ఖర్చులతో కొత్త బోరు వేయించారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. పదవి ఉన్నా లేకున్నా తన జీవితం ప్రజాసేవకే అంకితమని అన్నారు. బోరు వేయించడంతో కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్‌కు కాలనీ వాసుల శుభాకాంక్షలు



**మొయినాబాద్ : ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని భారద్వాజ్ కాలనీ నివాసులు మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం కాలనీలో నెలకొన్న పలు సమస్యలను చైర్మన్ గారి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షాకాలంలో నీరు నిల్వ ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అదేవిధంగా విద్యుత్ స్థంబాల కొరతతో రాత్రివేళల్లో చీకట్లు నెలకొంటున్నాయని, భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. సిమెంట్ రోడ్లు దెబ్బతినడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోందని, తాగునీటి పైప్‌లైన్ పాతబడటంతో నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిని శ్రద్ధగా విన్న చైర్మన్ సోనియా దర్శన్ గారు సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి అవసరమైన పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కాలనీ అభివృద్ధి మున్సిపాలిటీ ప్రాధాన్యతలో భాగమని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో నల్ల జైరాం రెడ్డి, గఫూర్, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, కృష్ణ, జైపాల్, వెంకట్, కురుమూర్తి, వెంకటేష్, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, రాజేష్, రాజిత్, రఘు, అంతిరెడ్డి, బాలూ, బాలరాజ్, బాలాజీ తదితర కాలనీ నివాసులు పాల్గొన్నారు. చైర్మన్ గారి హామీపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# పరీక్ష కేంద్రం వద్ద తల్లిదండ్రుల బండ్లు ఆపి చలాన్లు రాస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## - టిఆర్ పి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు ప్రారంభవం సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సెవాభావంతో తమ వంతు సహకరించుకోవాలని ఎల్ బి నగర్ నియోజకవర్గం ఇంచార్జి, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. పరీక్ష కేంద్రాలకు వెళ్ళేటప్పుడు విద్యార్థులు బండి లిఫ్ట్ అడిగిన ఏదైనా వస్తువు మర్చిన వాహనదారులు విద్యార్థులకు సహాయం చేయాలనివారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను ఐదు నిముషాలు ఆలస్యం అయినా అనుమతించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు తమ పిల్లలను దూర ప్రాంతశీ నుండి తీసుక వచ్చే విద్యార్థుల ప్రయాణం దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ పోలీసులు తల్లిదండ్రులకు సహకరించాలని వారు కోరారు. కాని కొందరు ట్రాఫిక్ పోలీసులు అతి ఉత్సాహంగా తల్లిదండ్రులను బండి ఆఫి ఆర్ సి, లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ ఉన్నదా అని ట్రాఫిక్ పోలీసులు నడిరోడ్డు పైనే బండి ఆపి చాలాన్లు రాస్తు ఇబ్బందులకు గురించేస్తున్నారని, తల్లిదండ్రులు తెలంగాణ రాజ్యాధికారం పార్టీ హెల్ప్ లైన్ కీ ఫోన్ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరి పరీక్ష కేంద్రం వద్దకు వెళ్లి ట్రాఫిక్ పోలీసులు బండి ఫోటోలు తీసి చలాన్లు ఇంటికి పంపిస్తున్నారని అంటున్నారు. మేము మా పిల్లలు పరీక్షలు ఎలా రాస్తున్నారో అని ఒక వైపు ఆలోచన చేస్తుంటే పరీక్షకేంద్రం దగ్గర ఉన్న బండ్ల వద్దకి వచ్చి చలాన్లు రాస్తున్నారని వారు తెలిపారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ కి అర్హత లేకున్నా, ఫోటోలు తీసి తమ అధికారుల మెప్పుకోసం ప్రభుత్వ ఖజానా నింపడం కోసం ట్రాఫిక్ పోలీసులు చలాన్ల రూపేనా ప్రజలను ఇబ్బందులకు గురించేస్తున్నారని వారు అన్నారు.

# మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం ప్రశాంత జీవితం ఇవ్వాలి

## -పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

## -ఆరోగ్య శేరిలింగంపల్లి ని తీర్చిదిద్దడమే నా ధ్యేయం గాంధీ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీ లో రూ. 19 లక్షల రూపాయల అంచనావ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటవిడుపు పరికరాలు ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఏఎస్ రాజు నగర్ కాలనీ లో ఈ రోజు ఓపెన్ జిమ్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,ఓపెన్ జిమ్ ద్వారా ఉదయం ,సాయంత్రం వాకింగ్ కు వచ్చే పిల్లలు, పెద్దలు,వృద్ధులు జిమ్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. పిల్లలకు ఆటస్థలం ఏర్పాటు చేయడం జరిగినది అని. అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. రాబోయే రోజులలో మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీ లలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి,ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని,ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని,ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని,ఆరోగ్యమే మహా భాగ్యం అని,కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. వివేకానంద నగర్ డివిజన్ లో గల పార్క్ లను అన్ని రంగాలలో సుందరికరించి,అన్ని హంగులతో ,అన్ని రకాల మౌళిక వసతులతో సుందరికరించి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, వాకింగ్ ట్రాక్ నిర్మాణం ద్వారా పిల్లలకు, పెద్దలకు వాకింగ్ చేసుకోవడానికి సులభంగా ఉండి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుంది అని,పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి,అన్ని రకాల వసతులు కలిపిస్తామని, పార్క్ లలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు,నర్సింహ రావు నాయకులు, కార్యకర్తలు,మహిళలు,కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరు వాహనాలు నడపాలి

## -శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్

## -శంషాబాద్ కూరగాయల మార్కెట్ వద్ద రెండో విడత అరైవ్ ఢ అలైవ్ కార్యక్రమం

## - వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు.
రెండో విడత అరైవ్ ఢ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని కూరగాయల మార్కెట్ వద్ద ట్రాఫిక్ నిబంధనలపై శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ క్యాబ్, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ప్రమాద సమయంలో హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలను రక్షించుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పమన్నారు. సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహనాన్ని నడపాలన్నారు. ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు ముందు వస్తున్న వాహనాలను గమనించి వాహనాలు నడపాలని, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే జరిమానా తప్పదన్నారు. టాపిక్ నిబంధనలు ఎవరు అతిక్రమించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రమేష్, ఏఆర్ ఎస్ఐ మతిన్, ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**----ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్**

**- అత్యాధునిక పరికరాలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో సేవలు**

**----హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్**

**- శంషాబాద్ లో లిమ్స్ కార్డియో, న్యూరో హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్**





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26. (ప్రజా జ్యోతి)** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని తొండపల్లి టోల్ ప్లాజా వద్ద డాక్టర్ రామ్ రాజ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిమ్స్ కార్డియో, న్యూరో నూతన హాస్పిటల్ లో గురువారం డాక్టర్ రామ్ రాజ్ తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేలకు డాక్టర్ రామ్ రాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రిలో లాభాపేక్షను లేకుండా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చి నూతన హాస్పిటల్ ను నెలకొల్పిన డాక్టర్ రామ్ రాజ్ బృందాన్ని ఎమ్మెల్యేలు అభినందించారు. శంషాబాద్ తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎంతోమంది వైద్య సేవల కొరకు పేదలు ఆసుపత్రికి వస్తుంటారని, ఆసుపత్రిలో వ్యాపారంలో కాకుండా సేవా దృక్పథంతో ముందుకు వెళ్లి సేవ చేయాలని సూచించారు. ఎంతోమంది సమయానికి వైద్యం అందక హైదరాబాద్ పోయేలోపే ప్రాణాలు కోల్పోయే వారన్నారు. ఇప్పుడు శంషాబాద్ లో ఇంత పెద్ద ఆసుపత్రికి నెలకొల్పడం వల్ల ఎంతోమంది ఎంతో మంది ప్రాణాలను కూడా కాపాడిన వారు అవుతారన్నారు. అత్యాధునిక పరికరాలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో 24 గంటల అత్యవసర సేవలు అందుబాటులో ఉండే విధంగా కృషి చేసిన డాక్టర్ రామరాజును అభినందిస్తున్నామన్నారు. డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో హృదయ నరాల సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజలకు నాణ్యమైన మెరుగైన నమ్మకమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. అత్యాధునిక పరికరాలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో 24 గంటల పాటు అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. గుండె సంబంధిత అత్యవసర చికిత్సలు మెదడుకు సంబంధించిన సమస్యలకు ఈ హాస్పిటల్ ప్రత్యేక కేంద్రంగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి, పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ ,నాయకులు గణేష్ గుప్తా బండి గోపాల్ యాదవ్, నీరటీ రాజు, దిద్యాల శ్రీనివాస్, శివ శంకర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, ఆనంద్, మోహన్ రావు, శ్రీనివాస్ గౌడ్, గౌస్ ఖాన్, విట్టల్ నాథ్ గౌడ్, మేకల వెంకటేష్, మెరుగు సురేష్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి కళ్యాణం..కమనీయం..రమనీయం

**- కల్కిదోన గోపాల స్వామి ఆలయాన్ని చూడముచ్చటగా అలంకరణ చేసిన ఆలయ ధర్మకర్తలు**

**- అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పులకించిన భక్త జనం**





**తలకొండపల్లి ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)** ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో మెలగాలని భక్తి భావంతోనే ముక్తి లభిస్తుందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వేంకటేశ్‌లు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ పరిధిలో ఎత్తైన కొండలపై స్వయంభువుగా వెలసి 500ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన చారిత్రాత్మకమైన కల్కిదోన గోపాల స్వామి ఆలయంలో బుధవారం రుక్మిణి సత్యభామ సమేత గోపాల స్వామివారి కల్యాణం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా స్వామి వారి కల్యాణోత్సవం ఆలయ ధర్మకర్త సిద్దాంతి పట్టాభి శర్మ అధ్వర్యంలో నిర్వహించిన వేడుకకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే మండలంలోని వివిధ మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ధర్మకర్త సిద్దాంతి పట్టాభిరామశర్మ ఆధ్వర్యంలో ఆలయాన్ని అన్ని అంగుళాలలో చూడముచ్చటగా కళ్యాణ మండపాన్ని నిర్వాహకులు శోభయామానంగా అలంకరించారు. బ్యాండ్ వాయిద్యాలు నడుమ అర్చకులు శ్రీనివాసమూర్తి,వెంకటేశ్వర శర్మ,కృష్ణమూర్తి,నితిన్ సిద్ధాంతిల ఆధ్వర్యంలో స్వామివారి మూలవిరాట్ లను ఆలయం నుంచి కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. మేళ తాళాలు వేదమంత్రాల నడుమ సిద్ధాంతి మాధురి కృష్ణమూర్తి,మాకం రమాదేవి వీరేశలింగం పుణ్య దంపతులు కూర్చొని స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా జరిపించారు. కళ్యాణోత్సవం అనంతరం వచ్చిన భక్తులకు భికుమాండ్ల శ్యాంసుందర్ అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఉప్పల వెంకటేష్ గుప్తాలు మాట్లాడుతూ..కల్కిదోన గోపాలస్వామి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖశాంతులతో జీవించేలా స్వామి వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం,ఆమనగల్ ఏఎంసి మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,చింతలపల్లి సర్పంచ్ యాదయ్య,ఉప సర్పంచ్ శ్రీను లావణ్య,వార్డు సభ్యులు శేఖర్,బాల్ రెడ్డి,జంగారెడ్డి, శ్రీనివాస్,సుధాకర్,నాయకులు శ్యామ్,యాదయ్య గౌడ్,రాకేష్,యాదయ్య వివిధ గ్రామాల ప్రజలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి )** 132 – జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవారి "పంచదశ" (15వ) వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలను తొలగిస్తూ కొలిచిన వారి కొంగు బంగారం గా నిలుస్తున్న కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తిరుమల రావు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కోశాధికారి రామాచారి, సభ్యులు ఎస్. వెంకటేశం, కొండా మురళి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, విజయ్ హరీష్, బాల మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్

**మదనపల్లి కొత్త తండా గ్రామంలో యువతి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్**

**పెళ్ళి కూతురుకు 51 వేల రూపాయలను అందజేసిన సర్పంచ్ పాత్లవత్ బుజ్జి గోపాల్ నాయక్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) ఇటీవ**ల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన మదనపల్లి కొత్త తాండ సర్పంచ్ పాతులావత్ బుజ్జి గోపాల్ నాయక్ తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోని సీతా గోపాల్ నాయక్ కూతురు వివాహ వేడుకలకు పాల్గొని 51 వేల రూపాయలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి సర్పంచ్ పాతులావత్ బుజ్జి గోపాల్ నాయక్ పెళ్లికూతురుకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామంలోని ప్రతి ఒక్క ఆడబిడ్డ పెళ్లికి 51 వేల రూపాయలను ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీ మేరకే ఇప్పటివరకు గ్రామంలో ఇద్దరు ఆడపిల్లలు జరిగాయని దానిలో భాగంగా ఈరోజు రెండవ హామీ 51 వేల రూపాయల ను పెళ్లికూతురుకి అందజేయడం జరిగిందన్నారు. ఇకముందు కూడా ఏ ఆడబిడ్డ పెళ్లి అయినా ఈ హామీని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో మిగిలి ఉన్న పనులు అన్నింటిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అంచలంచలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి కొత్త తండా వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చీపునుంతల గ్రామాన్ని అన్ని అంగుళాలలో అభివృద్ధి చేస్తాం

**- గ్రామంలో అండర్ డ్రైనేజ్ పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ**



**తలకొండపల్లి ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):** చీపునుంతల గ్రామాన్ని అన్ని అంగుళాలలో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ అన్నారు. గురువారంరంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో 3వ వార్డు ప్రాంతంలో అండర్ డ్రైనేజ్ పునర్నిర్మాణ పనులను సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ,ఉపసర్పంచ్ గుమ్మడి రాజు వార్డు సభ్యులు వంకూరి శ్రీరాములు చినుకుంట్ల రాజు మెడమోని రాజు గుమ్మడి శారద చినుకుంట్ల అంజమ్మలతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,మాజీ సర్పంచ్ బండి రఘుపతి,సెక్రెటరీ యాదగిరి సీనియర్ నాయకులు వెంకటరాజిరెడ్డి, రామచంద్రారెడ్డి,శ్రీశైలం గౌడ్,చెన్నయ్య,రమేష్,మల్లయ్య ,యాదగిరి,గణేష్,శివ, సాయినాథ్,జంగయ్య గ్రామపంచాయతీ సిబ్బంది గోపాల్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**తలకొండపల్లి ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ మండల బీసీ జేఏసీ అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ మరియు దేవుని పడకల్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్‌లు గురువారం జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యక ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్,మాజీ ఎంపీటీసి కడమోని రవి,వార్డు సభ్యులు కడమోని రాము,మద్దూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ 15వ వార్డ్ కౌన్సిలర్ అప్పాల సంధ్య సురేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు



**మొయినాబాద్ : ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ అప్పాల సంధ్య సురేష్ యాదవ్ గారికి స్థానిక బీజేపీ నాయకులు, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది. నాయకులు మాట్లాడుతూ, వార్డు అభివృద్ధికి కౌన్సిలర్ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆమె చురుకుగా స్పందిస్తూ సేవలందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వన్నాడా శివకుమార్, రవీందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎల్కగూడ మాజీ ఉప సర్పంచ్ మోకిలా వెంకటేష్, మధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు. వారు కౌన్సిలర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని కోరుతూ కార్యక్రమం ముగిసింది,

## చేవెళ్ల ఆర్డీవోగా పార్థ సింహారెడ్డి



**చేవెళ్ల, ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల రెవెన్యూ డివిజన్‌కు కొత్త ఆర్డీవోగా పార్థసింహారెడ్డి నియమితులయ్యారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్డీవోగా పనిచేస్తున్న ఆయనను ప్రభుత్వం బదిలీపై చేవెళ్లకు పంపింది. ఇదివరకు చేవెళ్ల ఆర్డీవోగా పనిచేసిన చంద్రకళా రెడ్డి ప్రమోషన్‌పై శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్‌గా వెళ్లిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజా బదిలీలతో చేవెళ్లకు పూర్తి స్థాయి ఆర్డీవో నియామకం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

# తమిళ గాంధీ నల్లకన్ను మరణం తీరనిలోటు

### - సిపిఐ నాయకుల నివాళులు

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)** ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, 101 సంవత్సరాలు జీవించిన తమిళ గాంధీ నల్ల కన్ను మరణించడం తమిళ ప్రజలకే కాకుండా దేశంలోని అట్టడుగు వర్గాల వారికి తీరనిలోటని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ సిపిఐ కుత్బుల్లాపూర్ మండల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సమావేశానికి మండలం కార్యదర్శి కె స్వామి అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న తమిళనాడులో నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక అవమానాలకు గురై తన 17వ ఏటలో సిపిఐ సభ్యత్వాన్ని తీసుకొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని సుమారు 7 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి విడుదలై ప్రజల కోసమే నిత్యం పోరాటం చేశారని దానికి గుర్తింపుగా తమిళనాడులో ప్రజలు వారిని తమిళ గాంధీ గా పిలుచుకుంటారని అన్నారు. అంతేకాకుండా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అందరూ నల్ల కన్ను ఎంతో గౌరవించేవారు అని, ముఖ్యంగా కరుణానిధి నల్ల కన్నును తన కన్నుగా అభివర్ణించారని, అదేవిధంగా స్టాలిన్ నల్లకన్ను ముఖ్యమంత్రి అయ్యాక ఆశీర్వాదం తీసుకున్నారని ఇలా తమిళ ప్రజలు మొత్తం నల్ల కన్ను ఒక గొప్ప నాయకుడిగా భావించే వారిని కానీ వారు నేడు అనారోగ్య కారణాలతో చనిపోవడం తమిళ ప్రజలకు, ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని లోటని అన్నారు. జీవించి ఉన్నప్పుడే కాకుండా మరణించాక కూడా వారి



మృతదేహాన్ని వైద్య విద్యార్థుల శిక్షణ కోసం గవర్నమెంట్ మెడికల్ హాస్పిటల్ కి రాసి ఇచ్చి మరణాంతరం కూడా ప్రజల కోసమే జీవించిన వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వారు నడిచిన మార్గంలో సిపిఐ కార్యకర్తలు నడిచి వారు కలలు కన్నా సమ సమాజం కొరకు పాటుపడాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలిలు ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల కార్యదర్శి కే స్వామి సహాయ కార్యదర్శులు వి హరినాథ్ రావు, డి రాములు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సమైక్య అధ్యక్షులు సంతోష్, సిపిఐ మండల నాయకులు నరసింహా రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, భీమేష్, గుర్రప్ప తదితరులు పాల్గొనడం జరిగింది

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవం

### - 700 మంది పేద విద్యార్థులకు రూ.2,500 చొప్పున చెక్కుల పంపిణీ



**మొయినాబాద్ : ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంజనీ దేవి గార్డెన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తూ 700 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2,500 చొప్పున ఆర్థిక సహాయంగా చెక్కులు పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించడం తన కర్తవ్యమని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు చెక్కుల అందజేత కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో సాగింది. పేద కుటుంబాల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయుక్తమని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ తరఫున విజయం సాధించిన నలుగురు కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. 4వ వార్డు కౌన్సిలర్ హిమాయత్ నగర్ షాబాద్ కిషన్, యెంకెపల్లి 9వ వార్డు కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్, 19వ వార్డు అప్పాజీగూడ కౌన్సిలర్ జగపతి యాదవ్, 26వ వార్డు కౌన్సిలర్ పడమటి మమత మోహన్ రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని సేవ చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం, బాకారం సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్, మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీపతి యాదవ్, వన్నాడ శివకుమార్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎంపీ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు,



# పట్టుపురుగుల పెంపకంలో కొరింతకుంట టాప్

### - జనగాం జిల్లా నుండి కొరింతకుంట తాండకు వచ్చిన రైతులు

### - పట్టుపురుగుల పెంపకంపై జనగాం రైతుల పరిశీలన

**తలకొండపల్లి ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని కోరింతకుంట తండా గ్రామంలో సాగు చేస్తున్న మల్బరీ తోటలు షెడ్లు పట్టుపురుగుల పెంపకం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుచుచున్నారు. గురువారం రాష్ట్రంలోని జనగాం జిల్లా రైతులు కొరింతకుంట తాండాలో పట్టుపురుగుల సాగు, మల్బరీ పెంపకం జరుగుతున్న విషయం పట్ల జనగాం రైతులు ఈ ప్రాంతానికి వచ్చి పరిశీలించి వాటిపై అవగాహన పెంచుకున్నారు. ఇక్కడ మల్బరీ సాగు విధానం చూసిన తర్వాత జనగాం రైతులు చాలా ఆసక్తిగా ఉందని తెలిపారు. మల్బరీ సాగు విధానం మెలకువలు పట్టుపురుగుల పెంచుకునే విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలు రైతులు పాటించాల్సిన పద్ధతులను ఆదర్శ రైతు శక్రు నాయక్ (చౌవాన్) షెడ్లలో పెంచుతున్న పట్టు పురుగులను మల్బరీ తోటలను పెంచే విధానం ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. అన్ని విరించినందుకు రైతులందరూ శక్రుకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టుపురుగుల పెంపకంలో కొరింతకుంట రాష్ట్రంలో టాఫ్ స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా మార్కెట్ ఆఫీసర్ సిహెచ్ నవీన్ పాల్ రెడ్డి, అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ టి. రాజయ్య, రైతు రమేష్, శంకర్ తదితర రైతులు పాల్గొన్నారు..



# గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పేరుతో చేపట్టిన రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం

**- ముసి బాధితులకు బిజెపి పార్టీ అండగా ఉంటుంది**

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**





మూసి గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ లో మధు పార్క్ అ-పార్ట్మెంట్ వాసులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిరాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పేరుతో చేపట్టిన రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మూసీ గోస.. బీజేపీ భరోసా ఇండ్లు కోల్పోతున్న బాధితులకు బాసటగా బీజేపీ తలపెట్టిన పరామర్శ యాత్రలో భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ పరిధిలోని మధు పార్క్ అపార్ట్మెంట్ వాసులను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పేరుతో చేపట్టిన రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ చాలా అరాచకం చేస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బాధితుల కుటుంబాలకు అన్యాయం జరగకుండా వారికి బీజేపీ పార్టీ చట్ట పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటుందని మధు పార్క్ అపార్ట్మెంట్ వాసులకు బరోసా ఇచ్చారు. సుమారు 450 ఫ్లాట్లు కలిగిన అపార్ట్మెంట్ అదేవిధంగా, బండ్లగూడ జాగీర్ విగ్నేశ్వర కాలనీ మరియు కేకే కాలనీ సుమారు 100కుటుంబ వాసులు రోడ్డులో పడడం దురదృష్టకరమని వెంటనే ఈ యొక్క పనులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కొరకు ఎంత దూరమైన వెళ్లి ప్రజలకు నష్టం కలగకుండా పోరాడుతామని భరోసా ఇచ్చారు. మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్స్ నివాసితుల దయనీయ స్థితి చూస్తుంటే మనసు కలిచివేస్తోందని అన్నారు. దేశ సేవ చేసిన మాజీ సైనికులు, రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు తమ జీవితకాల సంపాదనను ధారబోసి ఇక్కడ ఇళ్లు నిర్మించుకున్నారు. చట్టబద్ధంగా అన్ని అనుమతులు ఉన్నా, రాత్రికి రాత్రే నిబంధనలు



మారుస్తూ వారిని అక్రమదారులుగా చిత్రించడం అత్యంత దుర్మార్గపు చర్య అన్నారు. ముందస్తు లేకుండానే బఫర్ జోన్‌ను 12 మీటర్ల నుండి 50 మీటర్లకు పెంచి, ఈరోజు వారిని రోడ్డున పడేయాలని చూడటం నిరంకుశత్వంమే అన్నారు. వ్యవస్థపై నమ్మకంతో పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ప్రభుత్వ అనాలోచిత వైఖరికి నిదర్శనం అన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఈ యొక్కప్రక్రియను వెనక్కితీసుకునే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని తీవ్రంగా ఖండిస్తూ అపార్ట్మెంట్ వాసులకు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు సేవెళ్ల మహేందర్, బొక్క నరసింహారెడ్డి, స్థానికులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామములో లలిత శిష్య బృందం చే కూచిపూడి నృత్యప్రదర్శన



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి ):** మాదాపూర్ శిల్పారామంలో నిర్వహిస్తున్న ఖాదీ మహోత్సవ 2026 సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గురువారం తిరునగిరి లలిత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. బ్రహ్మాంజలి, వినరో భాగ్యము, కొలువైతివారంగా సాయి,బ్రహ్మమొక్కటే , గణేశా స్తుతి, రామాయణ శబ్దం,పరమపురుషుడు, దశావతార శబ్దం,మహాగణపతిమ్, పలుకే బంగారమాయెనా,జనుత శబ్దం,బృందావన నిలయే, జాలరులు కురియగా,నారాయణతే నమో నమో,జతిస్వరం అంశాలను విస్మయ, దేదీప్య,అనులేక, వేణిక, హనీషా, మానస, జాహ్నవి,గాయత్రీ, సుదేర్శన,తన్మయీ,మానస, శ్రీనిధి, అద్వితీ,భావన, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# దేవుని పడకల్ సర్పంచ్‌కు పితృవియోగం



**తలకొండపల్లి ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్‌కు గురువారం పితృ వియోగం జరిగింది. కానుగుల రాములు(82) మృతి పట్ల కుటుంబంలో విషాదఛాయలు అమలుకున్నాయి. నేడు దేవుని పడకల్ గ్రామంలో వారి అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుంది.

# హైకోర్టులో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ

**-- 30 ఏప్రిల్ 2026 వరకు గడువు పొడిగింపు**

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు సంబంధించిన జీఓ నంబర్ 252, జీఓ 103 సవరణలపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి యు డబ్ల్యూ జె ఎఫ్) దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఈ సందర్భంగా అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు పొడిగించనున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డికు బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి భీమేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

**మొయినాబాద్ : ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి** యెన్కెపల్లి బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి భీమేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. నాయకులు మాట్లాడుతూ, ఎంపీ ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళు తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యా రంగం, మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కొనియాడారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకుల శుభాకాంక్షలను స్వీకరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని మరింత సేవ చేయడానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ రాము దేవ్ రెడ్డి, అల్లం శేఖర్ గౌడ్



తదితరులు పాల్గొన్నారు. వారు కూడా ఎంపీకి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

# పసిపాప మృతిపై భగ్గుమన్న బీసీ సంఘం

**- న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబానికి అండగా ఉంటాం**

**- బీసీ యువజన నాయకులు పవన్ వాల్మీకి.**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలోని మల్లన్న జాతర సందర్భంగా జరిగిన కులవివక్షత సంఘటనకు బలి అయిన 2 నెలల పసి పాప మృతి ని ఖండిస్తూ బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం నిరసనలలతో కూడిన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామ బీసీ యువ నాయకుడు పవన్ వాల్మీకి పాల్గొని పసిపాప కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా పసిపాప మరణాన్ని కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని పసిపాప మృతికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు,యువకులు తదితరులు ఉన్నారు.

# సేవలతో ముద్ర వేసిన అశోక్ రెడ్డి, అంబటి సత్యంకు ఘన వీడ్కోలు..



**కుషాయిగూడ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి)** కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలందించిన సిబ్బంది జి. అశోక్ రెడ్డి (ఏఎస్ఐ) మరియు అంబటి సత్యం (హెడ్ కానిస్టేబుల్)లకు నేడు భావోద్వేగ భరితంగా ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వీరు ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ ఓ టి) మల్కాజిగిరికి బదిలీ కావడంతో సహచర సిబ్బంది గులాబీ మాలలు, శాలువాలతో సత్కరించి సాదరంగా వీడ్కోలు పలికారు. కుషాయిగూడలో తమ విధులను కర్తవ్యనిష్ఠతో, నిబద్ధతతో నిర్వహించిన ఈ ఇద్దరు అధికారులు ప్రజల విశ్వాసాన్ని సంపాదించడంలో ముందుండేవారని సహచరులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, సహృదయం, సహచరులతో సౌహార్దత వంటి లక్షణాలతో వారు ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఈ సందర్భంగా కుషాయిగూడ ఎస్ హెచ్ ఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, అశోక్ రెడ్డి మరియు అంబటి సత్యం సేవలు స్టేషన్‌కు ఎంతో తోడ్పాటును అందించాయని కొనియాడారు. వారి కొత్త బాధ్యతల్లో కూడా అదే ఉత్సాహంతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఎస్సైలు సుధాకర్ రెడ్డి, వెంకన్న, సాయిలు, సునీల్ రెడ్డి, విజయ్ తదితర సిబ్బంది కూడా వారితో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, వారి సేవలను ప్రశంసించారు. సహచరులతో ఉన్న అనుబంధం ఎప్పటికీ మధురస్మృతులుగా నిలిచిపోతుందని భావోద్వేగంగా తెలిపారు. కార్యక్రమం అనంతరం సిబ్బంది అందరూ కలిసి జ్ఞాపకార్థంగా ఫోటోలు దిగారు. కొత్త నియామక స్థానంలో మరింత ప్రతిష్టను సాధించాలని అందరూ ఆకాంక్షిస్తూ వీడ్కోలు పలికారు.



## వికారాబాద్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం ఎంపిక పోటీలు

### - జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎంఏ సత్తార్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (ఎస్ ఏ టి జి) వైస్ చైర్మన్ అండ్ ఎండీ ఆదేశాలు జిల్లా కలెక్టర్ అనుమతితో తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్లో 2026-27 విద్యాసంవత్సరానికి 4వ తరగతి ప్రవేశాల కోసం ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం.ఏ. సత్తార్ తెలిపారు.మొత్తం 10 బాలురు, 10 బాలికలను ఎంపిక చేయనున్నారు. అర్హులైన విద్యార్థులు 26 ఫిబ్రవరి 2026 నుండి 4 మార్చి 2026 వరకు https://tgss.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. 01.09.2017 నుండి 31.08.2018 మధ్య జన్మించి, ప్రస్తుతం 4వ తరగతి చదువబోతున్న విద్యార్థులు అర్హులు. మండల స్థాయి పోటీలు 13.03.2026 నుండి 17.03.2026 వరకు, రాష్ట్ర స్థాయి ఎంపికలు 27.04.2026 నుండి 01.05.2026 వరకు నిర్వహించబడతాయి. ఎత్తు, బరువు, 30 మీటర్ల పరుగులు, షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, 800 మీటర్ల పరుగులు తదితర క్రీడా పరీక్షలతో పాటు మెడికల్ టెస్ట్ నిర్వహిస్తారు. ఆసక్తిగల విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలతో మండల విద్యాధికారిని సంప్రదించి పోటీలలో పాల్గొనాలని అధికారులు సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా దీపా నర్సింలు

### -నియామక పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :-** తాండూరు మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా పట్లోళ్ళ దీపా నర్సింలు ను మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తాండూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా దీపా నర్సింలు నియమిస్తున్నట్లు ప్రకటించిన తదుపరిని యామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాండూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు అండగా నిలిచి అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ళ నర్సింలు, శ్రీనివాస్ చారి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, నూతన కౌన్సిలర్లు నాగలక్ష్మి అనంత్ రెడ్డి, బి అనిల్ కుమార్, ఎండి ఇర్షాద్, ఎండి జావిద్, సురేష్ నాయక్, నవీన సంతోష్ గౌడ్, నసీరాబాను (ఎజాజ్), అవుసుల యోగానంద్, మహేశ్వరి, సుప్రీత కరుణాకర్ పాటిల్, రూప రుద్రు పాటిల్, తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ మున్సిపాలిటీ బిఅర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా కడియాల వేణుగోపాల్ నియామకం



**వికారాబాద్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీలో బిఅర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా కడియాల వేణుగోపాల్‌ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకున్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో డాక్టర్ మెతుకు ఆనంద్ కౌన్సిలర్లు, పట్టణ బిఅర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. సమావేశంలో కౌన్సిలర్లు, నాయకుల అభిప్రాయాలను సేకరించిన అనంతరం కడియాల వేణుగోపాల్ పేరును ప్రతిపాదిoచగా, అందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కడియాల వేణుగోపాల్ సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కడియాల వేణుగోపాల్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మున్సిపాలిటీలో ప్రజాహిత కార్యక్రమాలకు కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే పేరుతో అక్రమ ఇసుక దందా

**- రైస్ మిల్ పేరుతో కోట్ల దుర్వినియోగం?**

**- బిఆర్ఎస్ సర్పంచులున్న గ్రామంలో నిధులు కేటాయించకపోవడంతో పక్షపాత ధోరణి చూపిస్తున్న ఎమ్మెల్యే**

**- బుయ్యని బ్రదర్స్ కను సన్నల్లో యాలాల మండలంలో అక్రమంగా ఇసుక, మొరం దందా**



**యాలాల్ ఫిబ్రవరి26 ప్రజా జ్యోతి** యాలాల్ మండలంలో ఇసుక,ఎర్రమట్టి అక్రమ రవాణాకు కేంద్రంగా మారిందని, దౌర్జన్యంగా అక్రమంగా ఇసుక,మొరం బుయ్యని సోదరుల కనుసన్నల్లో నడుస్తుందని ఆరోపించారు.అక్రమ రవాణాను అరికట్టాల్సిన రెవిన్యూ,పోలీసు అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్ పేరుతో కోట్ల రూపాయల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గత ప్రభుత్వ కాలంలో డీసీసీబీ చైర్మన్‌గా ఉన్న మనోహర్ రెడ్డి 12 రైస్ మిల్లులకు అనుమతులు మంజూరు చేశారని, అయితే వాటిలో కొన్ని మిల్లులకు పూర్తి స్థాయిలో అమలు కాలేదని స్థానికులు చెబుతున్నారు. దౌలాపూర్ సమీపంలో ఏర్పాటు చేయాల్సిన రైస్ మిల్ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో కాంట్రాక్టర్ చేతులెత్తేసిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. మిషన్ల కొనుగోలు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చూపించినప్పటికీ,స్థలంలో సరైన ఏర్పాట్లు లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డీసీసీబీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానిక నాయకులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ అండతోనే ఈ వ్యవహారం సాగుతోందని ఆరోపణలు చేస్తున్నారు.ఇప్పటికే మరోపక్క రైస్ మిల్లుల పేరుతో మరో అవకతవక బయటపడిందని ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.కోటి రూపాయలు యాలాల సహకార మాజీ చైర్మన్ నుండి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యాలాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి మాజీ సర్పంచులు బసిరెడ్డి రాఘవపూర్ వెంకటయ్య యువ నాయకులు కృష్ణ కుమార్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మనోహర్ రెడ్డి పక్కా లోకల్

**-నిర్ణయించేది మీరు కాదు ప్రజలు**

**-ఓటమిని తట్టుకోలేకనే ఆరోపణలు**

**-అభివృద్ధి కోసం ఆలోచించాలి**

**-బిఆర్ఎస్ విమర్శలను తిప్పి కొట్టిన కౌన్సిలర్లు**

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మాధవి లత**



**తాండూరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :-** ఎవరు లోకల్ ఎవరు నాన్ లోకల్ అనేది ప్రజలు నిర్ణయించారని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు జుంటుపల్లి వెంకటేష్, అల్లాపూర్ శ్రీకాంత్, ఎల్లప్ప, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు గాజుల మాధవి, మాజీ కౌన్సిలర్ బోయ రవిరాజ్ లు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మీడియా సమావేశంలో బదులిచ్చారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పక్క లోకల్ కాబట్టే గత అసెంబ్లీ ఎన్నికలలో ఆరువేల మెజారిటీతో గెలిపించారని గుర్తు చేశారు. 2004లోనే మనోహర్ రెడ్డి కి సొంత ఇల్లు ఉందని అనేది మర్చిపోయినట్లు ఉన్నారని గుర్తు చేశారు. అహంకారం లేని మానవత్వం కల్గిన నాయకుడు మనోహర్ రెడ్డి అని చెప్పారు. ఇదివరకు జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఎన్నడు లేని విధంగా మెజారిటీ కౌన్సిలర్ లను గెలిపించారని చెప్పారు. తాండూర్ పట్టణంలోని 36 వార్డులకు కూడా ఎలాంటి రాజకీయ విభేదాలకు తావు లేకుండా ఒక్కో వార్డుకు రూ 10 లక్షల నిధులను కేటాయించారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం మా నైజం అని పేర్కొన్నారు. ఏమి పని బాట లేకుండా ఉన్నందుకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం జరుగుతుందని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించినట్లు మాట్లాడడం తగదని హెచ్చరించారు. ఎన్నడు లేని విధంగా తాండూరు పురపాలక సంఘంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా పట్టణ ప్రజలు తీర్పునిచ్చారని చెప్పారు. ఆరవ వార్డులో మాజీ ఎమ్మెల్యే నివాసమున్నంత ప్రాంతంలో మాత్రమే అభివృద్ధి చేశారని విమర్శించారు. అదేవిధంగా పదో వార్డులో కనీసం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు కానీ కొత్తగా ఇంటిని నిర్మించుకొని ఇంటి చుట్టూ అభివృద్ధి చేసుకున్నంత సులువుగా ప్రజలు మరోసారి మోసపోరని ఆ వార్డ్ కౌన్సిలర్ శ్రీకాంత్ హెచ్చరించారు. అదేవిధంగా కుటుంబంలో విభేదాలు సృష్టిస్తున్నారని చెప్పినా దానికి తొమ్మిదవ వార్డు ప్రజల పిలుపుమేరకు తాను పోటీలో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ చెప్పారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**-పలు వార్డులలో విస్తృత పర్యటన**

**-అన్ని వార్డులలో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం**

**-మున్సిపల్ చైర్ పర్సన్ నిరజారెడ్డి**





**తాండూరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి:-** తాండూరు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో కూడ దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి చెప్పారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని పలు వార్డులలో స్థానిక వార్డు కౌన్సిలర్లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులను కల్పించడం కోసం కృషి చేస్తా నని చెప్పారు. పట్టణంలో దోమల నివారణ కోసం రాత్రి సమయంలో దోమల నివారణ మందును పిచికారి చేయించడం జరుగుతుందని చెప్పారు. రాజకీయ కచ్చితంగా వార్డుల అభివృద్ధి కోసం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని ఆశీస్సులతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ చెత్త పారవేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పారిశుధ్యపు వ్యవస్థపై ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం కాంగ్రెస్

**-బషీరాబాద్ మండలాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతాం**

**-పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం**

**ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**







**బషీరాబాద్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో పలు గ్రామాల్లో గురువారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి  ఇస్మాయిల్ పూర్, మైల్వార్, ఎక్మాయి, సిసి రోడ్స్ ఎస్హెచ్ఓ భవనం స్కిల్ డెవలప్మెంట్ భవనం కాంపౌండ్ వాల్ ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో దాదాపు రూ.92 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు మైల్వార్ గ్రామంలో రూ.11.20 లక్షలతో  ప్రహరీ గోడ, రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు పనులకు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే మహిళా సమైక్య భవనం ఇస్మాయిల్ పూర్ గ్రామంలో (ఏకాంబరి దేవాలయం) రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు పనులకు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే మహిళా సమైక్య భవనంకు ఎక్మాయ్ గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు పనులకు, రూ.10 లక్షలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్( డిఎంఎఫ్ టి) రూ.10.15 లక్షలతో ప్రభుత్వ పాఠశాల పహారి గోడ నిర్మాణానికి మూడు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బషీరాబాద్ మండలంలో పలు అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయడం జరిగింది వాటిని మార్చి  నెలలో ఆ పనులు పూర్తి చేయాలని గ్రామ కార్యదర్శులకు సర్పంచ్లకు తెలపడం జరిగింది. అభివృద్ధి విషయంలో ప్రతి గ్రామానికి 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, 350 కోట్లతో బషీరాబాద్ టు మైల్వార్ , కరణ్  కోట్ టు బషీరాబాద్, జుంటుపల్లి టు మైల్వార్, లక్ష్మీనారాయణపూర్ టు బషీరాబాద్ రోడ్లన్నీ పనులు ప్రారంభించడం జరిగింది బషీరాబాద్ మండలాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. మనది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్లు సీమా సుల్తాన ఖలీద్, పుప్పలి శశికళ మధుసూదన్, నామ్య నాయక్, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, ఏఎంసీ చైర్మన్ మాధవ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అజయ్ ప్రసాద్, రాకేష్ మహారాజ్, సుధాకర్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాము నాయక్, బిచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, కాశప్ప, శ్రీనివాస్ రెడ్డి,శ్యామప్ప, జనార్ధన్, వెంకటయ్య ,మంజు, వివిధ గ్రామాల నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# పదవి విరమణ పొందుతున్న లక్ష్మీ ఉపాధ్యాయురాలికి ఘన సత్కారం



**- ఉపాధ్యాయ జీవితం ఎంతో ఆదర్శమైనది**

**పిఆర్టియు  యూనియన్ నాయకులు**

**యాలాల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి** యాలాల్ మండలం పరిధిలోని అగ్గనూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సోషల్ స్టడీస్ ఉపాధ్యాయురాలిగా 35 సంవత్సరాలపాటు విశిష్ట సేవలందించి పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు  లక్ష్మీకి పాఠశాల యాజమాన్యం,సహచర ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి గురువు సేవలను స్మరించుకున్నారు. మూడున్నర దశాబ్దాలపాటు వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఆయన చేసిన కృషి అమూల్యమని ప్రసంగకర్తలు కొనియాడారు.పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల ప్రగతికి ఆమె చూపిన అంకితభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఉపాధ్యాయురాలు లక్ష్మీప్రభుదాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... సహచర ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారం వల్లే తన సేవా కాలం విజయవంతమైందని,పదవీ విరమణ అనంతరం కూడా విద్యా సేవలో కొనసాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది,గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో,ఆనందంతో నిండాలని అందరూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అగ్గనూర్ సర్పంచ్ మంజుల భీమప్ప ఉపసర్పంచ్ ఉప్పరి వెంకటయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్

# వికారాబాద్‌లో జాతీయ భద్రత వారోత్సవాల ర్యాలీ

**- నేడు డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు**

**- వికారాబాద్ పట్టణ సిఐ రఘుకుమార్**

**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి):**వికారాబాద్ పట్టణంలో జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 27, 2026న శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు బి.జె.ఆర్ జంక్షన్ నుంచి సత్యభారతి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎస్హెచ్ఓ పట్టణ సీఐ రఘు కుమార్ వెల్లడించారు. ర్యాలీ అనంతరం సత్యభారతి ఫంక్షన్ హాల్లో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరగనుండగా, జిల్లా ఎస్పీ  సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ఆటో, లారీ, డీసీఎం, క్యాబ్, ఇతర ఫోర్ వీలర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ ఆసుపత్రులు అయిన మహావీర్ హాస్పిటల్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్, మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వైద్యుల సమక్షంలో ఈ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల డ్రైవర్లు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని తమ కంటి ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# ఘనంగా సౌటా అఖిలాష్ టిల్లు పుట్టు పంచల శర్మని వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**బంట్వారం ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు సౌట మహేష్ సంగీత దంపతుల ముద్దుల తనయులు సౌటా అఖిల్ టిల్లు పుట్టు పంచల శర్మని వేడుకలను కుటుం బ సభ్యులతో సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు, ఈ సందర్భంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,,,, సంప్రదాయాలు కుటుంబ విలువలు సమాజానికి పునాది లాంటివని, ఇటువంటి కార్యక్రమాలు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సౌట పద్మా వెంకటేశం, మాజీ సర్పంచ్ ఆలంపల్లి లావణ్య శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, సీనియర్ నాయకులు జనగామ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దొరేటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్ బాధ్యతలు




**పెద్దేముల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి (డి సురేష్):-** పెద్దేముల్ ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్ గురువారం రోజు బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్ర ˇతలపై ప్రత్యేక కార్యచరణ రూపొంది స్తామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన విధంగా న్యాయం చేస్తానని వివరించారు. ఇదివరకు పెద్దేముల్ ఎస్సైగా విధులు నిర్వహించిన శంకర్ ను వికారాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్ కు బదిలీ చేశారు.

# నాడు ఫిర్యాదు-నేడు పరిష్కారం

**నావంద్గి రైల్వేస్టేషన్లో హుబ్లీ  నిలుపుదలకు**

**హర్షం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింలు**



**బషీరాబాద్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో నవంద్గి రైల్వేస్టేషన్లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలు ఆపుటకు 2014 సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం ప్రదీప్ కుమార్ తాండూర్ రైల్వే స్టేషన్ ను పరిశీలించిన సందర్భంగా బషీరాబాద్ మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింలు, అజయ్ ప్రసాద్, రాజు కులకర్ణ నాడు హుబ్లీ ఎక్స్ప్రెస్ ను నవాంద్గి రైల్వేస్టేషన్లో ఆపాలని వినతి పత్రం అందజేశారు నేడు అనగా గురువారం హుబ్లీ ట్రైన్  నిలుపుటకు రైల్వే అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింలు సంతోష వ్యక్తం చేశారు. హుబ్లీ ట్రైన్ ఆపడానికి శాశక్తులుగా  కృషిచేసిన  చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రధానవ ంంత్రి నరేంద్ర మోదీ రైల్వే శాఖ మంత్రి రైల్వే అధికారులకు బషీరాబాద్ మండలం ప్రజల నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ప్రజా ప్రతినిధులు హుబ్లీ ట్రైన్ ఆపడానికి ఆర్ఎంపీ డాక్టర్ జయరాం చారి మండల ప్రజా ప్రతినిధులు ఎన్నో ధర్నాలు చేయడం జరిగింది అట్టి ఫలితం  దక్కడంతో మండల ప్రజలు స్థానికులు సంతోష వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. హుబ్లీ ఎక్స్ప్రెస్ ట్రైన్ ఆపిన మొదటి రోజే కొందరు ప్రయాణికులు టికెట్స్ తీసుకొని  తాండూర్ వికారాబాద్ హైదరాబాద్ వెళ్లడం జరిగింది ఆ ప్రయాణికులు కూడా ఆనంద వ్యక్తం చేశారు.

